ముస్తాబైన కేశవ పెరుమాండ్ల ఆలయం

- మాఘ అమావాస్య జాతరకు ఏర్పాట్లు
- ఈనెల 9న గుట్టపై జాతర
- తరలిరానున్న భక్తులు

ఎల్లారెడ్డిపేట: మాఘ అమావాస్య జాతరను పురస్కరించుకుని మండలకేంద్రం శివారులోని శ్రీ లక్ష్మీ కేశవపెరుమాండ్ల–ఆంజనేయ స్వామి ఆలయం ముస్తాబవుతోంది. ఇప్పటికే ఆలయ కమిటీ సభ్యులు ఆలయానికి రంగులు వేశారు. ఈనెల 9న మాఘ అమావాస్య జాతర సందర్భంగా భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఆలయానికి 400 ఏళ్ల చరిత్ర ఉన్నట్లు స్థల పురాణాల ద్వారా తెలుస్తోంది.

బుగ్గరాజేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు

అక్కపెల్లి బుగ్గరాజేశ్వరస్వామి వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. మాఘ అమావాస్య రోజు కోనేరు నీటితో స్నానాలు చేసి అక్కడే స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తారు. గండదీపంలో నూనె పోసి మొక్కులు చెల్లించుకుంటారు. మండలంతోపాటు కోనరావుపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో జాతరకు తరలిరానున్నారు. జాతర రోజు సిరిసిల్ల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఒక్క రోజు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.


ముస్తాబైన ఆలయం


స్వామివార్ల విగ్రహాలు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ముస్తాబాద్: లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఏఎస్సై వెంకటరమణ అన్నారు. మండలంలోని నామాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రిబుల్ రైడింగ్ చేసేవారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తీసుకెళ్లవద్దని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ఇళ్లకు చేరాలన్నారు. పలువురికి జరిమానాలు విధించారు. హెడ్‌కానిస్టేబుల్ బాలనర్సయ్య, భూమయ్య, పీసీ బాలకిషన్ ఉన్నారు.


వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

ఎల్లారెడ్డిపేట: ఆరు గ్యారంటీలు అమలుచేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉందని, ఆ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి సతీశ్‌రెడ్డి విమర్శించారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మాజీ మంత్రి కేటీఆర్, కేసీఆర్ రేవంత్‌రెడ్డి అసత్య పదజాలంతో దూషించడాన్ని ఖండించారు. సీఎం హోదాలో ఉండి ఇష్టారీతిగా మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో నాయకులు అక్కెల తిరుపతి నాయక్, సింగారం మధు, అనిల్, ప్రమోద్, సిరికొండ నాగరాజు, గంట కిరణ్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను విమర్శిస్తే సహించం

ముస్తాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదని సెస్ మాజీ డైరెక్టర్ కొమ్ము బాలయ్య అన్నారు. మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ అధికారం గర్వంతో మాజీ సీఎం, మాజీ మంత్రులను మలకన చేసి మాట్లాడడం సరికాదన్నారు. మాజీ విప్ బాల్క సుమన్‌పై భౌతిక దాడులకు పాల్పడిన రోజులు మరిచిపోలేదన్నారు. కేసులకు భయపడేది లేదన్నారు. ఆయన వెంట అంకని రంజిత్, సంతోష్ తదితరులున్నారు.


మాట్లాడుతున్న బీఆర్‌ఎస్‌పై నాయకులు

బీజేపీది ప్రజా వ్యతిరేక పాలన

సిరిసిల్లటౌన్: కేంద్రంలో బీజేపీ ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందని వామపక్షాలు, కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. ఈనెల 16న దేశవ్యాప్తంగా చేపట్టే సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం సిరిసిల్లలోని కార్మిక భవనంలో రాష్ట్రవ్యాప్త సన్నాహక సమావేశంలో మాట్లాడారు. బీడీ కార్మికుల సమస్యలపై వచ్చే నెల 11న జిల్లా కార్యాలయం ఎదుట అన్ని ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. సంతాలి రాములు, ఆది రంగారెడ్డి, కొక్కుల శాంత, కేవీ అనసూయ, శ్రీనివాస్, గోదావరి, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మల్లేశం

'సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి'


ధర్నా చేస్తున్న నాయకులు

సిరిసిల్లటౌన్: బీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల నేతన్న చౌక్‌లో ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు కందర్ల రవితేజ్ మాట్లాడుతూ, భువనగిరిలో విద్యార్థినుల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. నాయకులు మట్టె శ్రీనివాస్, సందీప్, ధనుష్, సంపత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

వేములవాడరూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై పల్లెల్లో ఆ పార్టీ నాయకులు అవగాహన కల్పించారు. గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం పదండి) కార్యక్రమంలో భాగంగా వేములవాడ రూరల్ మండలం వట్టెంలలో బూత్ వారీగా మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి బూత్ కార్యకర్తలకు పథకాలపై వివరించారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జి నందగిరి రాహుల్ గౌడ్, బూత్ అధ్యక్షుడు మ్యాకల శ్రీనివాస్, సింగరవేని వాసర్, నాయకులు ఎర్రచంద్ర శేఖర్, బసవేని ప్రసాద్, రంగు వంశీ, గబ్బు మణిదీప్, బబ్లూ, తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

ఫిట్స్‌తో విద్యార్థి మృతి

కోనరావుపేట: ఫిట్స్‌తో బాధపడుతూ ఓ విద్యార్థి మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన చిలుక గంగాధర్–గంగవ్వ దంపతుల కుమారుడు వరుణ్ (12) ఏడో తరగతి చదువుతున్నాడు. రెండు రోజులక్రితం ఫిట్స్‌కు గురయ్యాడు. సోమవారం చికిత్స నిమిత్తం సిరిసిల్లలోని హిమాన్షు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతుండగా మృతిచెందాడు. మృతుడి తండ్రి గల్ఫ్‌లో ఉండగా కుమారుడు మృతిచెందిన విషయాన్ని సమాచారం అందించారు.

కరపత్రం ఆవిష్కరణ

తంగళ్లపల్లి(సిరిసిల్ల): మండలకేంద్రంలో మంగళవారం సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16న గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమ నాగరాజు, సీపీఐ మండల నాయకులు బానపల్లి శంకర్, అంజిరెడ్డి, రాజేందర్, మల్లయ్య, శంకర్, బాలమల్లు, ఆనంద్ పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట: ఈనెల 7న ముస్తాబాద్‌లో నిర్వహించనున్న విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను మండల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సెస్ ఏఈ రుషిక కోరారు. సబ్ డివిజన్ పరిధిలోని గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, వీర్నపల్లి మండలాల వినియోగదారుల సౌకర్యార్థం వేదికను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏఈ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడి

సిరిసిల్లక్రైం: జిల్లా కేంద్రంలోని ఓ పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేసి ఐదుగురిని పట్టుకున్నారు. వారి నుంచి సుమారు రూ. 2లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ముస్తాబాద్(సిరిసిల్ల): విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను మండలకేంద్రంలోని సెస్ సేవాసదన్‌లో బుధవారం నిర్వహించనున్నట్లు సెస్ ఏఈ విష్ణుతేజ తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక–2 నిజామాబాద్ చైర్‌పర్సన్ రామకృష్ణ ఆధ్వర్యంలో అర్జీలు స్వీకరిస్తారన్నారు. ఇందులో ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, వీర్నపల్లి మండలాలకు చెందిన సెస్ విద్యుత్ వినియోగదారులు పాల్గొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. నాలుగు మండలాల వినియోగదారులు పరిష్కార వేదికలో పాల్గొనాలని కోరారు.

నాలుగు హెల్మెట్లు చోరీ

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): ద్విచక్రవాహనదారుల హెల్మెట్లను సైతం దొంగలు ఎత్తుకెళ్తున్నారు. మంగళవారం పలువురి ద్విచక్రవాహనదారుల హెల్మెట్లను ఎత్తుకెళ్లారు. మండలకేంద్రంలోని పాత బస్టాండ్ పార్కింగ్ స్థలంలో బైక్‌లు నిలిపి ఇతర ప్రాంతాలకు వెళ్లారు. మంగళవారం నాలుగు ద్విచక్రవాహనాలకు తగిలించి ఉన్న హెల్మెట్లను ఎత్తుకెళ్లారు. వాహనదారుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి తిప్పాపూర్ ఎల్లమ్మ ఆలయం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం చింతలఠాణా గ్రామానికి చెందిన పసుల ప్రశాంత్ వేములవాడకు వెళ్తున్నాడు. వేములవాడ నుంచి వస్తున్న కారు తిప్పాపూర్ ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రశాంత్ ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రశాంత్‌కు తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే వేములవాడ ఏరియా ఆస్పత్రికి, అక్కడినుంచి కరీంనగర్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

సిలిండర్‌లో వ్యాపించిన మంటలు

కోనరావుపేట: ఇంట్లో గ్యాస్ స్టవ్ వెలిగిస్తుండగా సిలిండర్ నుంచి మంటలు చెలరేగాయి. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని కొండాపూర్ గంగిరెద్దుల కాలనీకి చెందిన గంట సమ్మవ్వ మంగళవారం ఉదయం వంట చేసేందుకు స్టవ్ వెలిగించారు. సిలిండర్‌లోంచి మంటలు రావడంతో అప్రమత్తమైన సమ్మవ్వ బయట పడేసింది. గ్రామస్తులు వెంటనే సిలిండర్‌పై తడిగుడ్డలు కప్పారు. అనంతరం కోనరావుపేటలోని గ్యాస్ ఏజెన్సీకి సమాచారం ఇవ్వడంతో నిర్వాహకులు వెంటనే సిలిండర్ తీసుకెళ్లి మంటలు ఆర్పారు.

పారిశుధ్యంపై ప్రత్యేక ప్రణాళిక

వేములవాడఅర్బన్: సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈనెల 7నుంచి 15 వరకు అన్ని గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వేములవాడ రూరల్ ఎంపీడీవో రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లో మురికి కాలువలు, వ్యక్తిగత మరుగుదొడ్లు, పిచ్చిమొక్కల తొలగింపు, తదితర పనులు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

కారు బోల్తా

వేములవాడఅర్బన్: వేములవాడ మండలం అగ్రహారం శివారులోని వేములవాడ – సిరిసిల్ల రహదారిలో కారు బోల్తాపడింది. పట్టణానికి చెందిన కారు సిరిసిల్లకు వెళ్తుండగా రోడ్డుపై గేదెను తప్పించబోయి కారు బోల్తాపడింది. కారులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులో ఉన్న ఇద్దరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని స్థానికులు తెలిపారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎల్లారెడ్డిపేట: పదో తరగతి విద్యార్థులు నిర్దిష్టమైన ప్రణాళికతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎస్సార్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షలపై అవగాహన కల్పించారు. పరీక్షలు రాసేటప్పుడు భయం వీడాలన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు విద్యార్థులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రామచంద్రం, సెక్రటరీ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకులకు మతిభ్రమించింది

గంభీరావుపేట(సిరిసిల్ల): సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కొత్త తెలంగాణ ఆవిష్కృతం కాబోతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం అన్నారు. మండలకేంద్రంలో ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం కూలిపోతుందని బీఆర్‌ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని, అవినీతిపై విచారణ విషయాన్ని సమాచారం అందించారు. నర్మాల ఎగువమానేరు ప్రాజెక్టుకు శాశ్వత జలకళ తెచ్చి రెండు లక్షల ఎకరాలకు సాగునీరందించాలని ప్రభుత్వాన్ని కోరుతామన్నారు. రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా గంభీరావుపేటకు చెందిన అజ్మతుల్లా హుస్సేన్ నియామకం కావడం ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గంభీరావుపేట తాజా మాజీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు, మండలశాఖ అధ్యక్షుడు హమీద్, పట్టణశాఖ అధ్యక్షుడు పాపాగారి రాజుగౌడ్, నాయకులు ఎల్ల నర్సయ్య, నాంచారిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రమేష్, ఎలుక రాజు, గౌరీశంకర్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కమిటీ ఎన్నిక

తంగళ్లపల్లి: మండలంలోని జిల్లెల్లలో రాముడి బండప్ప ఉన్న శ్రీ సీతారామ ఆలయం స్వామివారి కళ్యాణోత్సవ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సామాజిక సేవకుడు రజక సంఘం జిల్లా నాయకుడు దుబ్బాక రమేశ్, ఉపాధ్యక్షుడు కారంగుల కృష్ణాకర్ రావు, బండి మల్లయ్య, కోశాధికారిగా కొత్తపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఇట్టిరెడ్డి శ్రీనివాస్, కార్యదర్శులుగా కాసారపు మల్లయ్య, తాళ్లపల్లి శ్రీను, నర్సరెడ్డి, సభ్యులుగా నరేందర్ రెడ్డి, గంపేటి సత్యనారాయణ పబ్బతి లింగారెడ్డి, ఆనం బాలరాజు, అబ్బాడి అనిల్ రెడ్డి, బోయ రాజు, గొట్టం రంగారెడ్డి, వరుకుమాముల, గేన నర్సయ్య, ఎర్ర శంకర్, మనీరెడ్డి రవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చెన్నమనేని వెంకట్రావు, సింగిల్‌విండో చైర్మన్ కోడూరి భాస్కర్, మాజీ సర్పంచ్ మధు, మాజీ ఉపసర్పంచ్ సతీశ్ రెడ్డి, కమిటీ రాజిరెడ్డి, పబ్బతి విజయేందర్ రెడ్డి, తుపాకుల నర్సయ్య, కొమ్మెర రాజిరెడ్డి, పబ్బతి కృష్ణారెడ్డి, కందుకూరి పరుశరాములు, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ పనుల పరిశీలన

చందుర్తి(వేములవాడ): మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని మంగళవారం జెడ్పీ సీఈవో గౌతంరెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనుల్లో తీవ్ర జాప్యం ఎందుకు జరుగుతుందని సంబంధిత ఈఈని ఫోన్‌లో అడిగి తెలుసుకున్నారు. త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యత కొరవడితే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు హెచ్చరించారు. ఆయన వెంట ఎంపీడీవో వద్ధి రవీందర్, వైద్యాధికారి సంపత్ ఉన్నారు.

బీసీల కులగణనకు ఆమోదం తెలపడంపై హర్షం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): బీసీల కులగణను ప్రభుత్వం ఆమోదం తెలపడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కార్యదర్శి కంచర్ల రాజు అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ..బీసీల ఆకాంక్ష మేరకు కులగణనకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం బీసీల కులగణన పారదర్శకంగా,పట్టుదలగా చేపట్టాలన్నారు. సమావేశంలో నాయకులు కొమిరెశెట్టి తిరుపతి, దిద్ద శ్రీనివాస్‌గౌడ్, రాజానాయక్, ఉప్పుల రవి, తదితరులు పాల్గొన్నారు.

'గోరుముద్ద'కు విరాళం

చందుర్తి: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు పలువురు విరాళం అందజేశారు. మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి విరాళం అందించారు. మాజీ సర్పంచ్ గొట్టె ప్రభాకర్, మండల కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఎర్ర శ్రీనివాస్‌లు రూ.2వేల చొప్పున, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యురాలు పులి రేణుక రూ.1500 చొప్పున, మర్రి కృష్ణ రూ.వెయ్యి అందించారు.

తాళం వేసిన ఇళ్లలో చోరీ

తంగళ్లపల్లి: మండలకేంద్రం బాబాజీనగర్‌లో సోమవారం రాత్రి దొంగలు నాలుగిళ్లలో చోరీకి పాల్పడ్డారు. కడమంచి లింగమూర్తి ఇంట్లో రూ.40 వేలు, మేకల గంగారాం ఇంట్లో రూ.40 వేలు, అరతులం బంగారం, అంజనేయశర్మ ఇంట్లో రూ.30 వేలు, వెండి ఆభరణాలు దోచుకెళ్లారు. మేకల నర్సయ్య ఇంటి తాళాలు పగులగొట్టి చోరీకి యత్నించి పారిపోయారు. చోరీ జరిగిన ఇళ్లను ఎస్సై ప్రశాంత్ రెడ్డి పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాఠశాలకు విరాళం అందజేత

కోనరావుపేట: మండలంలోని మరిమడ్ల ఉన్నత పాఠశాలకు పూర్వవిద్యార్థి చేయూతనందించారు. గొల్లపల్లి (వట్టిమల్ల) గ్రామానికి చెందిన నూనె నరేశ్ యాదవ్ (హైమాస్ట్ లైట్ కాంట్రాక్టర్) మరిమడ్ల ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా బహుమతుల కోసం రూ.10 వేలు అందజేశారు. వీటితో పాటు పాఠశాల విద్యార్థుల కోసం నాలుగు కంప్యూటర్లు, హైమాస్ట్ లైట్ ఏర్పాటు చేశారు. నరేశ్‌ను ప్రధానోపాధ్యాయుడు ఎం.ఏ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు భాస్కర్, పద్మజ, పద్మ, రవి, శ్రీనివాస్, గంగాధర్, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.

రికార్డుల తనిఖీకి ఆదేశాలు

కోనరావుపేట: మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీలో రికార్డుల తనిఖీకి జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాలు జారీచేశారు. గ్రామానికి చెందిన నేషూరి రత్నాకర్ కొండాపూర్ గ్రామ సమాచారం కోసం సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకోగా రికార్డు ల పరిశీలన సమయంలో ఫొటో లు, వీడియో తీసుకోవడానికి అనుమతి ఇవ్వలేదని అప్పీలు చేసుకున్నట్లు తెలిపారు. అర్జీదారు కోరిన విధంగా పంచాయతీ రికార్డుల తనిఖీ, సమాచారం అందించేందుకు తగిన ఆదేశాలు ఇవ్వాలని ఎంపీడీవో, గ్రామ కార్యదర్శికి ఆదేశాలు జారీచేశారు.

బాల్క సుమన్‌పై చర్యలు తీసుకోవాలి


ఎల్లారెడ్డిపేట: బాల్కసుమన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు


ముస్తాబాద్ ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరిసిల్లటౌన్: సభ్యసమాజం తలదించుకునేలా మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాటలున్నాయని కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు అన్నారు. సుమన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల టౌన్‌లో మంగళవారం ఫిర్యాదు చేసి మాట్లాడారు. ఆయన వెంట నాయకులు శివరాజు, హన్మంతు, రాజు, తదితరులున్నారు.

వేములవాడరూరల్: సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మాట్లాడిన వ్యాఖ్యలను టీపీసీసీ పార్టీ తరఫున ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు బొజ్జ కనకయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మొన్నటి వరకు బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నా ఏం చేయలేని బాల్క సుమన్ పదవి పోయాక మతిభ్రమించి మాట్లాడుతున్నారు.

ఎల్లారెడ్డిపేట: సీఎం రేవంత్‌రెడ్డిపై బాల్క సుమన్ అసభ్య పదజాలంతో దూషించడంపై మండల రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను చెప్పుల దండవేసి నిరసన వ్యక్తం చేశారు.

దిష్టిబొమ్మ దహనం

మండలకేంద్రంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: సీఎం రేవంత్‌ రెడ్డిని అసభ్యపదజాలంతో దూషించడం పట్ల బాల్క సుమన్ చిత్రపటానికి చెప్పుల దండ వేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి అంబేడ్కర్ చౌక్‌లో చిత్రపటాన్ని దహనం చేశారు. డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి, చెర్ల లింగం, నాయకులు గండి నారాయణ, ఐప్ప మహేశ్, గంగాధర్, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్‌ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిని అవమానించడం మూర్ఖత్వమని జెడ్పీటీసీ గుండం నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్ల బాల్‌రెడ్డి అన్నారు. సీఎంను దూషించిన బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్తాబాద్‌లో కాంగ్రెస్ నాయకులు ర్యాలీ చేపట్టారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో సుమన్‌పై ఫిర్యాదు చేశారు. ఎంపీటీసీ శ్రీనివాస్, రాజిరెడ్డి, డీటీ నర్సింలు, తలారి నర్సింలు, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాబాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు

తంగళ్లపల్లి(సిరిసిల్ల): ఇల్లంతకుంట మండల పరిధిలోని దాబాల్లో మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు. మంగళవారం వెంకట్రావుపల్లి, ఇల్లంతకుంట, పెద్దలింగాపూర్ గ్రామాల్లోని దాబాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఎస్సై మాట్లాడుతూ దాబాల్లో మద్యం అమ్మకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై మోతిరాం, హెడ్ కానిస్టేబుళ్లు లక్ష్మణ్, దేవేందర్ రెడ్డి, కానిస్టేబుళ్లు మధు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



క్లుప్తంగా

నా గెలుపులో మీ పాత్ర ఎంతో ఉంది

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్


మాట్లాడుతున్న విప్ ఆది శ్రీనివాస్

వేములవాడరూరల్: 'నా గెలుపులో మీ పాత్ర ఎంతో ఉంది' అని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలోని గ్లోబల్ రివైవల్ సెంటర్ చర్చి 9వ వార్షికోత్సవ స్తుతి పండుగ వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి చర్చికి వచ్చిన సందర్భంగా క్రైస్తవులు ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాలకు సమన్యాయం చేస్తుందని విప్ పేర్కొన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రంగు వెంకటేశ్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట వరకు రైళ్లను పొడిగించాలి


ఎంపీకి వినతిపత్రం ఇస్తున్న ఆనంద్‌బాబు

సిరిసిల్ల: హైదరాబాద్ బొల్లారం వరకు నడుస్తున్న బీజాపూర్ రైలు(57129), నిజామాబాద్ వరకు నడుస్తున్న పండరీపూర్ రైలు(01413)ను సిద్దిపేట వరకు పొడిగించాలని బీజేపీ చేనేత సెల్ జిల్లా కన్వీనర్ కోడం ఆనంద్‌బాబు కోరారు. మంగళవారం ఎంపీ బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ రైళ్లను సిద్దిపేట వరకు పొడిగించడం ద్వారా సిరిసిల్ల, వేములవాడ, హుస్నాబాద్, దుబ్బాక ప్రాంతాల చేనేత కార్మికులకు ఆయా ప్రాంతాలకు వెళ్లేందుకు రైలు వసతి దరి చేరుతుందని పేర్కొన్నారు.

రేపు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

సిరిసిల్లకల్చరల్: జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహణకు అండర్ 16 బాలబాలికలను ఎంపిక చేయనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి సింగారపు తిరుపతి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బోర్డుమెంట్ కమ్ సెలెక్షన్స్ ఉదయం 9 గంటలకు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. 55 కిలోలలోపు బరువు, 2008 మార్చి 20తర్వాత జన్మించిన ఆసక్తి గల బాలబాలికలు ఒరిజినల్ సర్టిఫికెట్లతో రిపోర్ట్ చేయాలన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని సూర్యాపేటలో ఈనెల 16 నుంచి జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికచేయనున్నట్లు తెలిపారు.

సీపీఆర్‌పై అవగాహన


అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి

చందుర్తి: గుండెపోటుకు గురైతే సీపీఆర్ ద్వారా వ్యక్తి ప్రాణాలు కాపాడవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సంపత్‌కుమార్ తెలిపారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బందికి సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. జీవనశైలిలో కార్డియాక్ అరెస్టు కారణంగా మరణాల సంఖ్య పెరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, స్టాఫ్ నర్సులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సన్మార్గంలో నడవాలి


మాట్లాడుతున్న సంతోష్

సిరిసిల్లకల్చరల్: విద్యార్థులు సన్మార్గంలో నడుస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దేవిక, నవి పారా మెడికల్ ఆఫీసర్ సంతోష్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన బాలరక్ష భవన్, ఉమెన్ హబ్ కార్యక్రమంలో మాట్లాడారు. పోషకాహారంతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువుల్లో శ్రద్ధచూపాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ నిర్దిష్ట లక్ష్యం వైపు కష్టపడి పయనించాలని సూచించారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ బుర్ర వెంకటేశం, సామల వివేకానంద్, కనకయ్య, చంద్రమౌళి, రాజయ్య, సురేశ్, అరుంధతి, విజయ, అంజలి, యాలు, శేఖర్, చంద్రశేఖర్, రాజశేఖర్, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.